అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి : కలెక్టర్

కలెక్టరేట్, మార్చి 17 : ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తీసుకున్నారు. కాగా, ప్రజావాణికి రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్‌కు 11, ఉపాధి కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖకు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీవో కార్యాలయం, ఎస్డీసీకి మూడు చొప్పున, నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, తదితరుల నుంచి మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. డీఆర్డీవో శేషాద్రి, ఉన్నతాధికారులున్నారు.

ఫార్మాసిస్టులు నిబద్ధతతో పని చేయాలి

కలెక్టరేట్, మార్చి 17 : జిల్లాలోని ఫార్మాసిస్టులు నిబద్ధతతో పని చేయాలని జిల్లా వైద్యాధికారి డా. ఎస్ రజిత ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో జిల్లాలోని పీహెచ్‌సీ, ఆర్‌బీఎస్‌కే ఫార్మాసిస్టులకు అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. ఎస్ రజిత మాట్లాడుతూ, ఫార్మాసిస్టులు నిబద్ధతతో పని చేయాలని ఐఎఫ్ఏ (ఐరన్ పోలిక్ యాసిడ్) మాత్రలు సప్లయి చైన్ మేనేజ్‌మెంట్‌పై పలు సూచనలు చేశారు. డాక్టర్లు ఎంజిలా అల్ఫ్రెడ్, అనిత, ప్రోగ్రాం ఆఫీసర్ డా. నయిమా జహ, వైద్యురాలు శాంత, బాలయ్య, రాజ్ కుమార్, సుదర్శన్ పాల్గొన్నారు.

పకడ్బందీగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

బోయినపల్లి (వేములవాడ) మార్చి 17: ఇంటింటా సేకరించ నున్న స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్యాధి కారి రజిత సూచించారు. మండలంలోని విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సోమవారం మాట్లాడారు. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం, స్పర్శ లేకుండా రాగి మచ్చలు తదితర వాటిపై ఆశలు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే 14 రోజులపాటు నిర్వహిస్తారని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ అంజిల్ ఆల్ఫ్రెడ్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ వైద్య సిబ్బంది ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్, మార్చి 17 : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఎంపిక పోటీలు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అండర్ 14,16,18,20 మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో జరిగిన 100, 400 మీటర్ జావలిన్ పోటీల్లో వివిధ మండలాల నుంచి హాజరైన వారిలో నుంచి 20 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, మహేందర్, నవీన్, కనకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్, పెన్నులు పంపిణీ

పరీక్ష ప్యాడ్లు అందజేసిన రవి

వేములవాడ రూరల్, మార్చి 17 : పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందజేసినట్లు వేములవాడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి తెలి పారు. సోమవారం మండలంలోని హన్మాజీ పేటతో పాటు చెక్కపల్లి, ఫాజుల్‌నగర్, వట్టెంల, చెక్కపల్లి, మర్రిపల్లి, నూకలమర్రిలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశామన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు సూచనతో సుమారు 160 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. సెస్ డైరెక్టర్ దేవరాజం, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ సర్పంచులు ఏశ తిరుపతి, కట్కం మల్లేశం, పెండ్యాల తిరుపతి, తంపుల సుమన్, వెల్మ బాల్‌రెడ్డి, మొగిలి దేవరాజం, లక్కే మధు, మంద శ్రీనివాస్, మోహన్, పసుల అంజి, తలారి రవి, పరశురాములు, నరేశ్, సంతోష్, వేణు, సుదర్శన్, రత్నాకర్‌రెడ్డి, దేవరాజులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ముస్తాబాద్, మార్చి 17 : మండలకేంద్రంలో ఇటీవల గుండెపోటుతో ఒకరు, విహారయాత్రకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడికి కటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు బీ సురేందర్‌రావు నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్తాబాద్‌కు చెందిన కౌలు రైతు, వరద రాజయ్య ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ. 5వేల నగదు అందజేశారు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చెవుల మల్లేశం, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అన్వర్ ఎల్లం, సత్యం, శ్రీనివాస్ ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

వేములవాడ రూరల్, మార్చి 17: మండలంలోని నాగయ్యపల్లి గ్రామశివారులోని చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. కొన్ని రోజుల నుంచి ఎక్స్‌కవేటర్ సాయంతో ట్రాక్టర్‌లో మట్టిని యథేచ్చగా మట్టిని తరలిస్తున్నా పట్టించుకునే వారే లేరు. మట్టి తరలింపుపై ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

బోయినపల్లి (వేములవాడ) మార్చి 17: బోయినపల్లి మండల కేంద్రం నుంచి వేములవాడ వెళ్లే రహదారిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మల్లేశం (40) మృతి చెందాడు, గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన మల్లేశం కొన్నేళ్లుగా బోయినపల్లి మండలకేంద్రంలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. గొర్రెల కాపరిగా జీవనోపాధి పొందుతుండగా, ఇతడికి భార్య గంగజళ, కుమారుడు, కూతురు ఉన్నారు.

గంజాయి విక్రేతలపై కేసు

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 17: మండలంలోని తడగొండ గ్రామ శివారులో ఇటుక బట్టి తయారీ వద్ద గంజాయి విక్రయించేందుకు సోమవారం యత్నించిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని పట్టుకొని తనిఖీలు చేయగా, 105 గ్రాముల గంజాయితో పాటు రూ.2625 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షకు బీఆర్ఎస్ మద్దతు

ముస్తాబాద్, మార్చి 17: ఎస్సీ వర్గీకరణ 11 శాతం అమలు చేసిన తరువాతే ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయాకులు మండల కేంద్రంలో చేపట్టిన దీక్షకు బీఆర్ఎస్ నాయకులు మద్దతిచ్చారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయాకుల దీక్ష రెండో రోజు కొనసాగింది. బీఆర్ఎస్ సీనియార్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు నర్సిహ్మారెడ్డి, సర్వర్‌పాషా, జహంగీర్, మనోహర్. స్వామి, భరత్, ఎల్లం, చెవుల మల్లేశ్‌యాదవ్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు కొమ్ము బాలయ్య, సుంచు బాబు, పల్లె సత్యంగౌడ్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిదంపతుల కల్యాణం

శివనామస్మరణతో మార్మోగిన రాజన్న క్షేత్రం

వేములవాడ కల్చరల్ : రాజన్న ఆలయంలో శివపార్వతుల కల్యాణం గురువారం కాంచినకనులదే భాగ్యం అన్నట్లుగా నయనానందకరంగా అశేష భక్తజనుల మధ్య ఘనంగా జరిగింది. భక్తులు, శివశత్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పెళ్లి వేదికపై పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో రాజరాజేశ్వర స్వామి-పార్వతీదేవి భక్తులకు దర్శనమిచ్చారు. శివుడి కల్యాణం సర్వజగత్తుకే పండుగ.. ఆకాశమే పందిరిగా భూదేవి పీటగా జరిగే పార్వతీ-పరమేశ్వరుల కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

కల్యాణం జరిపిస్తున్న పండితులు

సిరిసిల్ల టౌన్ : అంబేద్కర్ చౌరస్తాలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్ : కేసీఆర్, కేటీఆర్, జగదీశ్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజా సమస్యలపై నిలదీస్తే సస్పెండ్ చేస్తారా?

- కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నాయకుల ధ్వజం
- జిల్లాలో కేసీఆర్, కేటీఆర్, జగదీశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

వేములవాడ రూరల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, మార్చి 17: ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం సిరిసిల్లలోని నేతన్న చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో దురహంకార పాలనను అందిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు అనీల్‌గౌడ్, గాజుల మహేశ్, మట్టి తిరుపతి, అడిచర్ల సాయికృష్ణ, శ్రీరాం, వంశీకృష్ణ, అజయ్, గంగారాం, సాయి, ఆదిత్య, తేజ, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో: కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమాధానం చెప్పలేక సస్పెన్షన్‌లు..

ఎల్లారెడ్డిపేట, మార్చి 17: అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రజా సమస్యలపై మాట్లాడితే, ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దాటవేత చర్యగా సస్పెన్షన్ చేయడం దుర్మార్గమని మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మురళీమోహన్, నాయకులు అప్సరున్నీసా, జబ్బార్, అజ్మీరా తిరుపతినాయక్, మందాటి రాము, చందనం శివ, బాల్‌రాజ్‌నర్సాగౌడ్, గుండాడి వెంకట్‌రెడ్డి, ములిగె ప్రమోద్, సింగారం మధు, ఎన్గందుల నర్సింలు, అల్లం శ్రీకాంత్, పూణ్యానాయక్, సీత్యానాయక్, కల్యాణ్, ప్రభునాయక్ ఉన్నారు.

వేములవాడ రూరల్, మార్చి 17: వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణతల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు గొస్కుల రవి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిర్లు నరాల శేఖర్, రామచందర్, మహేశ్, శంకర్, శేఖర్, కుమార్, క్రాంతి, శ్రీనివాస్, కమలాకర్, మల్లేశం, వెంకన్న, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, అంజి, పర్వేజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల తీరుపై బీఆర్ఎస్ నాయకులు ఫైర్

సిరిసిల్ల రూరల్, మార్చి 17 : సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్లో మాట్లాడుతున్నారని, సీఎం తో పాటు కాంగ్రెస్ నేతల తీరు కూడా మార్చుకోవాలని బీఆర్ఎస్ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, మాజీ మండల అధ్యక్షుడు అంకారపు రవీందర్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, వెంకటరమణారెడ్డి, మాట్ల మధు, వేణుకోపాల్ రావు, జగన్, నవీన్ రావు, చంటి యాదవ్, మహేశ్, దేవేందర్, అబుబాకర్, భాను మూర్తి ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ముస్తాబాద్, మార్చి 17 : పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని నామాపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని చెర్ పర్సన్ తలారి రాణి నర్సింలు, వెటర్నరీ డాక్టర్ నిఖిల సుపట్ల ప్రారంభించగా, ముఖ్య అతిథిగా హాజరైన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి హాజరై మాట్లాడారు. వైస్ చైర్మన్ వేముల రాంరెడ్డి,డైరెక్టర్లు శంకర్, కదిరే సత్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

వీర్నపల్లి, మార్చి 17 : ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని బీఎస్పీ మండలాధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 2020-21లో ఎస్సీ కార్పొరేషన్‌లో రుణాలకు దరఖాస్తు చేయగా, సబ్సిడీ లోన్ కూడా మంజూరైందని తెలిపారు. నిధుల కొరతతో రుణాలు రాలేదని మండిపడ్డారు. సబ్సిడీ నిధులను విడుదల చేయాలని కోరారు.

ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులే ముద్దు

సిరిసిల్ల రూరల్, మార్చి 17 ; ప్లాస్టిక్ వాడకం వద్దు బట్ట సంచులే ముద్దు అంటూ తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బట్ట సంచులను అందజేశారు. ఏకో కార్యక్రమాల నిర్వాహకులు రాజేశ్వర రావు, ఉపాధ్యాయులు శారద, రమేశ్, శైలజ, శిరీష, రవీందర్ రెడ్డి, పద్మ, సమత, సంతోష్ ఉన్నారు.

వర్గీకరణ చట్టం అమలు చేయాలి

కలెక్టరేట్, మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ వర్గీకరణ చట్టం బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. కాగా, సోమవారం నాటికి నిరసన దీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి. ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదం పొంది అమలులోకి వచ్చేంత వరకు జిల్లాల్లో, మండలాల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు దీక్షలు కొనసాగిస్తామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టేంత వరకు దీక్షలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు. ఎమార్పీఎస్ నాయకులు కానాపూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయడానికే 'గ్రీవెన్స్ డే'

- ఎస్పీ మహేశ్ బీ. గితే • 18 ఫిర్యాదులు స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ మహేశ్ బీ. గితె

తెలంగాణ చౌక్, మార్చి 17 : ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై బాధితులకు సత్వర న్యాయం అందించేలా గ్రీవెన్స్ డే కార్యాక్రమాన్ని ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేశ్ బీ. గితె అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు.

వేములవాడ: కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా మనోహర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

రుద్రంగి/వేములవాడ, మార్చి 17 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పుట్టిన వేడుకలు వేములవాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకొని, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో కేకులు కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల సెస్ డైరెక్టర్ దేవరాజు, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, మారం కుమార్, సిరిగిరి రామ్‌చందర్, జోగిని శంకర్, ముద్రకోళ వెంకటేశం, గోలి మహేశ్, నాయకులు నీలం శేఖర్, గుడిసె సదానందం, కట్కుకం మల్లేశం, కొండ నర్సయ్య, కుమ్మరి శ్రీనివాస్, కందుల క్రాంతి కుమార్, కమలాకర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రవి గౌడ్, శేఖర్, వెంకట్ రెడ్డి, రాఘవ రెడ్డి, మహేశ్, పోతు అనిల్ కుమార్, మహేశ్ ఉన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొడగంటి శ్యామ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. నాయకులు మంచె రాజేశం, కంటె రెడ్డి, ఉప్పులూటి గణేశ్, తలారీ నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, సామ నగేశ్, ఆకుల గంగాధర్, నాగరాజు పాల్గొన్నారు.

వైద్య సేవలో అలసత్వం వద్దు

వేములవాడ, మార్చి 17: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వద్దని కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా సూచించారు. సోమవారం వేములవాడ ఏరియా దవాఖాన కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, దవాఖానలోని అన్ని విభాగాలను, రోగులకు సేవలందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రతి విభాగాన్ని కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరుని కలెక్టర్ పర్యవేక్షించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి భవన నమూనాలో పేర్కొన్న విధంగా వార్డులు, గదులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. డా. పెంచలయ్య, వైద్య సిబ్బంది, అధికారులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

చందుర్తి,మార్చ్ 17: నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యతని సనుగుల ప్రధానోపాధ్యాయుడు రేగొండ సత్య నారాయణ అన్నారు. సోమవారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై సనుగుల గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ముఖేశ్, ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంబటి శంకర్, సూరంపల్లి శ్రీనివాస్, మండాడి శ్రీనివాస్ రెడ్డి, కారం రాజ్ కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

భగీరథ జలం.. కలుషితం

- ఎల్లారెడ్డిపేట అంబేద్కర్‌కాలనీ ప్రజలకు ఎలర్జీ..
- ఒంటిపై దద్దుర్లు.. పోశమ్మ, ఎల్లమ్మ తల్లికావచ్చని మొక్కులు
- నీటి శుద్ధి లేకపోవడమే కారణమని తేల్చిన స్థానిక వైద్యులు
- స్వచ్ఛమైన జలం అందించాలని వేడుకోలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 17: మిషన్ భగీరథ జలాల శుద్ధీకరణ అటకెక్కింది. అధికారుల నిర్లక్ష్యం.. పట్టింపులేమితో కంపు కొడుతున్నది. ఇందుకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ వాసుల పరిస్థితే నిదర్శనంగా నిలుస్తున్నది. మండల కేంద్రంలో అన్ని రకాల గృహాలు, గుడులు, ఆఫీసులు మొత్తం 2,080 ఆవాసాలకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి. కిషన్‌దాస్ పేట, అంగడిబజార్, మొదటి బైపాస్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి నీరందిస్తున్నారు. అంగడి బజార్ ఓవర్ హెడ్ ట్యాంకు నుంచే అంబేద్కర్ కాలనీకి నీరు సరఫరా చేస్తున్నారు. అయితే వారం రోజులుగా రంగు మారిన నీళ్లే సరఫరా అవుతుండడంతో తాగలేకపోతున్నారు. ఏం చేయాలో తెలియక వడకట్టి అవే నీటిని వాడుతూ చర్మ సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. మొదట్లో చర్మం మీద దద్దులు వస్తే తమ కులదైవం ఎల్లమ్మనో, పోషమ్మనో అని గుల్లకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నా ఫలితం లేకపోయింది. తీరా సోమవారం స్థానిక వైద్యుల వద్దకు వెళితే నీటి శుద్ధి లేకపోవడమే కారణమని చెప్పడంతో కంగుతిన్నారు. స్వచ్ఛమైన జలం అందించాలని వేడుకుంటున్నారు. కొందరు బోరుబావుల వద్ద బిందెల్లో నీటిని తెచ్చుకుని పొదుపుగా వాడుకునే పరిస్థితి ఏర్పడింది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సంతోష్‌ను వివరణ కోరగా, మిడ్ మానేర్‌లో నీటి మట్టం తగ్గడంతో నీళ్లు అప్పుడప్పుడు పసుపురంగులో వస్తుండడంతో సమస్య ఏర్పడుతున్నదని, అయినప్పటికీ గ్రామంలో క్లోరినేషన్ చేయించి నీటిని వదిలేలా సిబ్బందికి సూచిస్తున్నామని తెలిపారు. కార్యదర్శి ప్రవీణ్‌ను వివరణ కోరగా, ప్రతి నెల 1, 11, 21వ తేదీల్లో ప్రతి ట్యాంకును శుభ్రం చేయిస్తున్నామని, బ్లీచింగ్ చేసిన తర్వాతే నీటిని వదులుతున్నామని చెప్పారు.

భగీరథ నీటితో చిన్నారుల చర్మానికి అయిన ఎలర్జీ

పోశమ్మ అనుకుని గుడికి పొయిన..

నాకు కిడ్నీ స్టోన్స్ ఆపరేషన్ అయింది. చర్మం మీద దద్దుర్లు వస్తే పోషమ్మనేమో అనుకుని గుడికోయి కొబ్బరికాయ కొట్టిన. అయినా తగ్గలే. ఇంకా పెరుగుతున్నయ్. మా ఇంటి ముంద టోల్లకు గూడ గిట్లనే దద్దుర్లైనయి. కొన్ని రోజుల నుంచి భగీరథ నీళ్ల పసుపు రంగుల వత్తున్నయ్. మా భార్య కూడా పేషంట్. మేం ఎక్కడికి పోయి నీళ్లు తెచ్చుకోవాలె. సార్లు నీళ్లు మంచిగచ్చెటట్టు సూడాలె.

- బుర్క నర్సయ్య, భగీరథ నీటి బాధితుడు, ఎల్లారెడ్డిపేట.

పాలన చేతగాకనే ప్రతిపక్షంపై విమర్శలు

గంభీరావుపేట, మార్చి 17 : ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రజాపాలన చేతగాకనే ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ విమర్శలు చేస్తూ అసహనానికి కోల్పోతుందని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో యూత్ నేతలతో కలిసి వారు మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని, మా నేతల దిష్టిబొమ్మలు తగలపెట్టినంత మాత్రాన అవి వారి గుండెల నుంచి చెదిరిపోవన్నారు. ఇచ్చిన హామీలు, పాలన చేతకాక మీరు బీఆర్ఎస్ నేతలపై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలన్నారు. నేతలు చిట్టంపల్లి భిక్షపతి, నిమ్మ శ్రీకాంత్‌రెడ్డి, బాబు, శంకర్, అర్జున్, రాకేశ్, బాలకృష్ణ ఉన్నారు.

గుండుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ముస్తాబాద్, మార్చి 17 : మండలంలోని పలు తండాల్లో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, సిరిసిల్ల డీటీఎఫ్ ఎక్సైజ్ ఎస్ఐ శైలజ, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ మజీద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దాడుల్లో 300 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేసి, 8 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడుంబా తమరు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు.

వరి పంటకు అగ్గి తెగులు

ఇల్లంతకుంట, మార్చి 17 : మండలంలోని కందికట్కూర్, రంగంపేగ గ్రామాల్లో సోమవారం వరి పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించామని, ఏఈవో లలిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి పైరు వేసిన రైతులు పంటలపై జాగ్రత్తగా ఉండాలని పలు చోట్ల వరి పైరుకు అగ్గి తెగులు సోకిందన్నారు. అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగుల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి.లీ మందును ఎకరాకు పిచికారీ చేయాలన్నారు.

నిబంధనలు పాటించాలి

వీర్నపల్లి, మార్చి 17 : ఇసుక రవాణాదారులు నిబంధనలు పాటించాలని తహసీల్దార్ మారుతిరెడ్డి సూచించారు. మండలకేంద్రంలో గర్జనపల్లి మూలవాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల అనుమతిపత్రాలు తనిఖీ చేశారు. కాసులకు ఆశపడి నిర్దేశించిన సమయం కంటే ముందే ఇసుకను నింపి, రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించాలని సూచించారు. ఇసుక లోడ్‌తో ట్రాక్టర్ వేగంగా నడపవద్దని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ
మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189